# ప్రేమా నీకు జోహారు!

సూర్యాస్తమయ మయింది

అది నాంపల్లి రైల్వేస్టేషన్, ట్రయిన్ కదలబోతూ ఉండగా సుధీర్‌బాబూ హడావుడిగా వచ్చి ఎక్కేశాడు.

ఆ ట్రయిన్ ఎక్కడికెళుతుంది అన్నది అతనికి అక్కర్లేదు. ఆ వూరి నుండి పారిపోవాలి. ఎక్కడికో వెళ్ళిపోవాలి. అంతే!

ఎక్కడికి? ఎందుకు??

కంపార్ట్‌మెంట్‌లో రకరకాల మనుషులున్నారు. ఈ ప్రపంచంలో లాగే.

సుధీర్‌బాబు మవునంగా వెళ్ళి, ఒక కార్నర్ సీటులో కూర్చున్నాడు. పక్కనే కిటికీ ఉంది. వెళుతున్న ట్రయిన్‌లోంచి కిటికీ గుండా చూస్తూవుంటే తనలో ఇమడని మనుషులను ప్రకృతి వేగంగా బయటకు నెట్టేస్తున్నట్టుగా వుంది.

క్షణంలో ఆ దృశ్యం మాయమయింది.

సుధీర్‌బాబు కళ్ళల్లో సూర్య నిలిచింది.

"ప్రేమ అంత గాయం చేస్తుంది అనుకోలేదు." — భారంగా కళ్ళు మూసుకున్నాడు సుధీర్. కానీ చెవులు మూసుకున్నా.... మూర్తి, వర్మ, శర్మ మాటలు రింగు.... రింగు మంటూనే ఉన్నాయ్.

"సూర్య వెడిపోయిన ఆడది. నిన్నెలాగో వల్లో వేసుకుంది.

మమ్మల్ని ట్రై చేసింది. మేం జాగ్రత్త పడ్డా. పాపం పసివాడివి. వయసు పొంగులో దాని మాటలకు లొంగిపోయావ్."

ట్రయిన్ కూ మన్న కూత.... పరుగెత్తుతున్న రొద....

సుధీర్ కళ్ళు తెరిచాడు.

ప్రయాణికులు ఏవేవో మాట్లాడుకుంటూ ఉన్నారు.

"ఆం.... చూడండి బాబూ!"—కంపార్ట్‌మెంట్‌లో ఎవరో వేలంపాట పెట్టారు.

సిగరెట్ ముట్టించుకున్నాడు సుధీర్‌బాబు. విరిసిన పువ్వులాంటి సూర్య ...ఛ్ఛ... ఎంత ఆపుకుందామన్న ఆలోచనలు ఆగడం లేదు ఆమె చుట్టూ పరిభ్రమిస్తూ ఉన్నాయ్ ఎక్కడిదీ శక్తి ఆమెకు?

మొదటిరోజు ఆమె పరిచయం గుర్తొచ్చింది—పచ్చిక మధ్య పసిడి బొమ్మలా వీరెండలో కూర్చొని హుస్సేన్‌సాగర్‌లో నీటి పురులను తదేకంగా చూస్తున్న ఆమె, ఎందుకో ఉన్నట్టుండి తపస్సమాధి భగ్నమయిన యోగినిలా, రివ్వున లేచి నీటి వైపు నడక సాగించింది.

అప్పటివరకూ 'నువ్వే నా ప్రపంచం' అన్నటు ఆమెనే చూస్తూ, అల్లంత దూరాన నిలుచుని వున్న తనకు — ఆమె లేచి నడవడంలో కల చెదిరినట్టయింది. తన హృదయంలో అప్పుడే ప్రాణం పోసుకుంటున్న ఒక అందమైన అప్సరాంగన చిత్రం ఎవరో చెరిపేసినట్లయింది ఆమెతో పాటు కలిసి నడవాలన్న క్రొత్త కోరిక రెక్కలు చాపుకుంది. ఎలా?

ఆమె కూర్చున్న చోటుపై దృష్టి మళ్ళగానే ఉత్సాహం ఉరకలు వేసింది.

ఆమె వెండి తాళాల గుత్తి అక్కడే ఉంది. వెంటనే వెళ్ళి అవి అందుకుని, ఆమె వెంట వేగంగా వెళ్ళాడు.

అప్పటికే ఆమె పాదాలను హుస్సేన్‌సాగర్ నీళ్ళు అభిషేకం చేస్తున్నాయ్. ఆమె మరింత ముందుకు పోవాలని ఆలోచిస్తున్నట్లుంది.

"ఏమండీ!" పిలిచాడు తను.

చీర కుచ్చిళ్ళు కాస్తంత ఎత్తి పట్టుకొని వున్న ఆమె, అలాగే తల మాత్రం వెనక్కి త్రిప్పి, భుజం మీదగా చూసింది.

"ఇవీ .. ఆమె కళ్ళల్లో! కాంతిని అస్వాదించిన తమ అంతకన్నా మరేం మాట్లాడలేక పోయాడు తాళాల గుత్తి ముందుకు చాచి.

కుచ్చిళ్ళు కిందికి వదిలి దేవతలా దగ్గరకు నడిచి వచ్చి, కీస్ అందుకుని "థ్యాంక్స్" చెప్పి చరచరా రోడ్డువైపుకు మళ్ళీ నడవసాగింది.

"ఎక్స్‌క్యూజ్మి" తన కంఠంలో ధైర్యం లోపించింది. రక్త ప్రవాహం మాత్రం ఎక్కువయింది

వెళుతూ వెళుతూ ఆమె ఆగింది ఇటు తిరక్కుండానే.

"మీ పేరు?" అడిగాడు తను చివరకి.

"సూర్య" అని చెప్పేసి వెళ్ళిపోయింది. తను ఆగి పొయ్యాడు. అక్కడే ఆమె నడకను చూస్తూ.

"సూర్య" తన పెదవులు, హృదయము గొణిగాయి మధురంగా.

పడమట.... నగర శివార్లలో అస్తమించవలసిన సూర్యుడు, ఆమె వళ్ళంతా ప్రాకి, రోడ్డువైపు వెలుగుతున్నట్టనిపించింది

"బాయ్' జత సర్దుకో!" అంటూ ఎవరో భుజం తట్టడంతో ఇహంలో పడ్డాడు సుధీర్‌బాబు

సుధీర్‌బాబు కొంచెం జరిగి, సిగరెట్ దమ్ము లాగాడు.

"ఆలోచించడం" జీవరాశి మొత్తం మీద మనిషిలో అనంతస్థాయికి అభివృద్ధి చెందింది. అయితే అదే ఒకోసారి మానవజాతి పాలిటి శాపంగా పరిణమిస్తుంది.

ఆ తప్పు ఆలోచించడంలో ఉందా? ఆలోచనా విధానంలో ఉందా?

అంతుబట్టదు—

సుధీర్‌బాబు . భాగ్యనగరంలో సెక్రటెరియేట్‌లో ఆఫీసర్.

బ్రహ్మచారి,

ఉప్పెనలో అందర్నీ పోగొట్టుకొని, తన వాళ్ళంటూ, ఎవ్వర్నీ మిగుల్చుకోని దురదృష్టవంతుడు.

అంతర్ముఖుడై జీవిస్తున్న అతని హృదయంలో అమనిలా సాక్షాత్కరించింది సూర్య. సికిందరాబాద్‌లో టెలిఫోన్ ఎక్స్చేంజీలో ఉద్యోగిని సూర్య.

జంట నగరాలను కలిపే హుస్సేన్‌సాగర్ ఈ జంటనూ టాంక్ బండ్‌లో కలిపింది.

ప్రతి ఆదివారమూ తప్పనిసరిగా హుస్సేన్‌సాగర్ మీదికి షికారు వచ్చే సుధీర్‌బాబుకు, అప్పుడప్పుడూ తనలాగే ఒంటరిగా దర్శన మిచ్చేది సూర్య.

ఎప్పుడూ సంధ్య కాంతులలో జలకాలాడే సాగర్ అందాల్ని తదేకంగా చూస్తూ వుండేది చేపల్లా తళుక్కుమనే కళ్ళతో సూర్య.

ఆమె పరిచయం చేసుకున్న కొన్నాళ్ళకు, సుధీర్‌బాబు, ధైర్యం చేసి ఒకనాడు అడిగాడు. "మీరెప్పుడు తెల్లబట్టలే ధరిస్తారు. తెలుపంటే అంత ఇష్టమా?"

"అవును మన జాతీయ జండాలో ధర్మ చక్రాన్ని ధరించిన తెలుపు రంగంటే నాకు చిన్ననాటి నుండి ఎంతో ఇష్టం అయితే అదే రంగు జీవితాంతం ధరించాల్స వుంటుందనుకోలేదు." అన్నది సూర్య నిర్లిప్తంగా

"అంటే?"

"అడిగారు కాబట్టి చెబుతున్నాను. పెళ్ళయిన రెండు సంవత్సరాలకు ట్రయిన్ యాక్సిడెంట్‌లో మా వారు మరణించారు. అప్పటి నుండి తెల్లని బట్టలకు అంకితమయ్యాను."

# ప్రేమా నీకు జోహారు!

సూర్యాస్తమయ మయింది

అది నాంపల్లి రైల్వేస్టేషన్, ట్రయిన్ కదలబోతూ ఉండగా సుధీర్‌బాబూ హడావుడిగా వచ్చి ఎక్కేశాడు.

ఆ ట్రయిన్ ఎక్కడికెళుతుంది అన్నది అతనికి అక్కర్లేదు. ఆ వూరి నుండి పారిపోవాలి. ఎక్కడికో వెళ్ళిపోవాలి. అంతే!

ఎక్కడికి? ఎందుకు??

కంపార్ట్‌మెంట్‌లో రకరకాల మనుషులున్నారు. ఈ ప్రపంచంలో లాగే.

సుధీర్‌బాబు మవునంగా వెళ్ళి, ఒక కార్నర్ సీటులో కూర్చున్నాడు. పక్కనే కిటికీ ఉంది. వెళుతున్న ట్రయిన్‌లోంచి కిటికీ గుండా చూస్తూవుంటే తనలో ఇమడని మనుషులను ప్రకృతి వేగంగా బయటకు నెట్టేస్తున్నట్టుగా వుంది.

క్షణంలో ఆ దృశ్యం మాయమయింది.

సుధీర్‌బాబు కళ్ళల్లో సూర్య నిలిచింది.

"ప్రేమ అంత గాయం చేస్తుంది అనుకోలేదు." — భారంగా కళ్ళు మూసుకున్నాడు సుధీర్. కానీ చెవులు మూసుకున్నా.... మూర్తి, వర్మ, శర్మ మాటలు రింగు.... రింగు మంటూనే ఉన్నాయ్.

"సూర్య చెడిపోయిన ఆడది. నిన్నెలాగో వల్లో వేసుకుంది. మమ్మల్ని ట్రై చేసింది. మేం జాగ్రత్త పడ్డా. పాపం పసివాడివి. వయసు పొంగులో దాని మాటలకు లొంగిపోయావ్."

ట్రయిన్ కూ మన్న కూత.... పరుగెత్తుతున్న రొద....

సుధీర్ కళ్ళు తెరిచాడు

ప్రయాణికులు ఏవేవో మాట్లాడుకుంటూ ఉన్నారు.

"ఆం.... చూడండి బాబూ!"—కంపార్ట్‌మెంట్‌లో ఎవరో వేలంపాట పెట్టారు.

సిగరెట్ ముట్టించుకున్నాడు సుధీర్‌బాబు. విరిసిన పువ్వులాంటి సూర్య ...ఛ్ఛ ... ఎంత అపుకుందామన్న ఆలోచనలు ఆగడం లేదు ఆమె చుట్టూ పరిభ్రమిస్తూ ఉన్నాయ్ ఎక్కడిదీ శక్తి ఆమెకు?

మొదటిరోజు ఆమె పరిచయం గుర్తొచ్చింది—పచ్చిక మధ్య పసిడి బొమ్మలా వీరెండలో కూర్చొని హుస్సేన్‌సాగర్‌లో నీటి పురులను తదేకంగా చూస్తున్న ఆమె, ఎందుకో ఉన్నట్టుండి తపస్సమాధి భగ్నమయిన యోగినిలా, రివ్వున లేచి నీటి వైపు నడక సాగించింది.

అప్పటివరకూ 'నువ్వే నా ప్రపంచం' అన్నటు ఆమెనే చూస్తూ, అల్లంత దూరాన నిలుచుని వున్న తనకు — ఆమె లేచి నడవడంలో కల చెదిరినట్టయింది. తన హృదయంలో అప్పుడే ప్రాణం పోసుకుంటున్న ఒక అందమైన అప్సరాంగన చిత్రం ఎవరో చెరిపేసినట్లయింది ఆమెతో పాటు కలిసి నడవాలన్న క్రొత్త కోరిక రెక్కలు చాపుకుంది. ఎలా?

ఆమె కూర్చున్న బోటుపై దృష్టి మళ్ళగానే ఉత్సాహం ఉరకలు వేసింది.

ఆమె వెండి తాళాల గుత్తి అక్కడే ఉంది. వెంటనే వెళ్ళి అవి అందుకుని, ఆమె వెంట వేగంగా వెళ్ళాడు.

అప్పటికే ఆమె పాదాలను హుస్సేన్‌సాగర్ నీళ్ళు అభిషేకం చేస్తున్నాయ్. ఆమె మరింత ముందుకు పోవాలని ఆలోచిస్తున్నట్లుంది.

"ఏమండీ!" పిలవాడు తను.

చీర కుచ్చిళ్ళు కాస్తంత ఎత్తి పట్టుకొని వున్న ఆమె, అలాగే తల మాత్రం వెనక్కి త్రిప్పి, భుజం మీదిగా చూసింది.

"ఇవీ ... ఆమె కళ్ళల్లో! కాంతిని అస్వాదించిన తమ అంతకన్నా మరేం మాట్లాడలేక పోయాడు తాళాల గుత్తి ముందుకు చాచి.

కుచ్చిళ్ళు కిందికి వదిలి దేవతలా దగ్గరకు నడిచి వచ్చి, కీస్ అందుకుని "థ్యాంక్స్" చెప్పి చరచరా రోడ్డువైపుకు మళ్ళి నడవసాగింది.

"ఎక్స్‌క్యూజ్మీ" తన కంఠంలో ధైర్యం లోపించింది. రక్త ప్రవాహం మాత్రం ఎక్కువయింది

వెళుతూ వెళుతూ ఆమె ఆగింది ఇటు తిరక్కుండానే.

"మీ పేరు?" అడిగాడు తను చివరకి.

"సూర్య" అని చెప్పేసి వెళ్ళిపోయింది. తను ఆగి పొయ్యాడు. అక్కడే ఆమె నడకను చూస్తూ.

"సూర్య" తన పెదవులు, హృదయము గొణిగాయి మధురంగా.

పడమట.... నగర శివార్లలో అస్తమించవలసిన సూర్యుడు, ఆమె వళ్ళంతా ప్రాకి, రోడ్డువైపు వెలుగుతున్నట్టనిపించింది

"బాయ్ జత సర్దుకో!" అంటూ ఎవరో భుజం తట్టడంతో ఇహంలో పడ్డాడు సుధీర్‌బాబు

సుధీర్‌బాబు కొంచెం జరిగి, సిగరెట్ దమ్ము లాగాడు.

"ఆలోచించడం" జీవరాశి మొత్తం మీద మనిషిలో అనంతస్థాయికి అభివృద్ధి చెందింది. అయితే అదే ఒకోసారి మానవజాతి పాలిటి శాపంగా పరిణమిస్తుంది.

ఆ తప్పు ఆలోచించడంలో ఉందా? ఆలోచనా విధానంలో ఉందా? అంతుబట్టదు—

సుధీర్‌బాబు . భాగ్యనగరంలో సెక్రటేరియేట్‌లో ఆఫీసర్.

బ్రహ్మచారి,

ఉప్పెనలో అందర్నీ పోగొట్టుకొని, తన వాళ్ళంటూ, ఎవ్వర్నీ మిగుల్చుకోని దురదృష్టవంతుడు.

అంతర్ముఖుడై జీవిస్తున్న అతని హృదయంలో అమనిలా సాక్షాత్కరించింది సూర్య. సికిందరాబాద్‌లో టెలిఫోన్ ఎక్స్‌చేంజీలో ఉద్యోగిని సూర్య.

జంట నగరాలను కలిపే హుస్సేన్‌సాగర్ ఈ జంటనూ టాంక్ బండ్‌లో కలిపింది.

ప్రతి ఆదివారమూ తప్పనిసరిగా హుస్సేన్‌సాగర్ మీదికి షికారు వచ్చే సుధీర్‌బాబుకు, అప్పుడప్పుడూ తనలాగే ఒంటరిగా దర్శన మిచ్చేది సూర్య.

ఎప్పుడూ సంధ్య కాంతులలో జలకాలాడే సాగర్ అందాల్ని తదేకంగా చూస్తూ వుండేది చేపల్లా తళుక్కుమనే కళ్ళతో సూర్య.

ఆమె పరిచయం చేసుకున్న కొన్నాళ్ళకు, సుధీర్‌బాబు. ధైర్యం చేసి ఒకనాడు అడిగాడు. ''మీరెప్పుడు తెల్లబట్టలే ధరిస్తారు. తెలుపంటే అంత ఇష్టమా?''

"అవును మన జాతీయ జండాలో ధర్మ చక్రాన్ని ధరించిన తెలుపు రంగంటే నాకు చిన్ననాటి నుండి ఎంతో ఇష్టం అయితే అదే రంగు జీవితాంతం ధరించాల్సి వుంటుందనుకోలేదు." అన్నది సూర్య నిర్లిప్తంగా

''అంటే?''

"అడిగారు కాబట్టి చెబుతున్నాను. పెళ్ళయిన రెండు సంవత్సరాలకు ట్రయిన్ యాక్సిడెంట్‌లో మా వారు మరణించారు. అప్పటి నుండి తెల్లని బట్టలకు అంకితమయ్యాను."

ఒక క్షణం నిశ్శబ్దం.

"భర్త చనిపోతే తెల్లని బట్టలు ధరించాలని ఎక్కడన్నా ఉందా?? అందులో ఈ ఆధునిక కాలంలో ..."

"లేదు, కానీ నేను వితంతువును, ఒక పాపకు తల్లిని – నన్ను నేను దాచుకోవడం నాకిష్టం లేదు అందుకే ఇలా వ్యక్తీకరించుకుంటూ ఉంటాను"

"నేను నీ వ్యక్తీకరణను అనువదించుకోలేక పోయాను. పాప వయసెంత?"

"రెండో సంవత్సరం. మావారు పోయి రెండేళ్ళు అవుతూంది. చదువుకున్నాను కాబట్టి ఎలాగో ఉద్యోగం చేసి ... నాకంటూ మిగిలిన అమ్మను, పాపను బ్రతికించుకో గలుగుతున్నాను."

ఆమె గొంతు జీరపోయింది.

"మీకు వాళ్ళన్నా మిగిలారు, నాకు నా వాళ్ళంటూ ఎవ్వరూ లేరు. అందర్నీ ఉప్పెన పొట్టన పెట్టుకుంది." సుధీర్‌బాబు గొంతు అర్ధ మయింది.

సూర్య కళ్ళెత్తి మొదటిసారిగా అతని వంక మెత్తగా చూసింది,

సుధీర్ మళ్ళీ మామూలు మూడ్‌లోకి వచ్చి, "హుస్సేన్‌సాగర్ నీళ్ళ వంక మీరు ఎందుకలా చూస్తూ ఉంటారు తదేకంగా" అంటూ ఆమె కళ్ళల్లో ఏదో వెదకబోయాడు, అప్పటికే ఆమె కళ్ళు దించుకుంది.

"అందులో కలిసి పోవాలనిపిస్తుంది, అప్పుడప్పుడు"

"ఎందుకని?" అడిగాడు సుధీర్

"భర్త చనిపోయిన స్త్రీని ఈ సమాజం చూసే చిన్న చూపు ఇంకా అంతరించక పోయినందుకు కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ,

రాజారాం మోహనరాయ్, మహాత్మాగాంధిని ఈ జనం అప్పుడే మరిచి పోయినందుకు. ఆత్మక్షోభ భరించలేక పోతున్నందుకు. కానీ ... కానీ.... అమ్మా, పాపా గుర్తొస్తారు. హృదయాన్ని పట్టుకు వెనక్కు లాగుతారు. అందుకే ఆ పని చేయలేక పోతున్నాను అమె కనురెప్పల్ని అశ్రువులు తడిపాయి. బాధను బలంతంగా దిగమింగుతూంది ఆమె

"నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను...."

సజల నయనాలను పైకెత్తి చూసింది సూర్య.

"మీరు రచయితలా?"

"కాదు. ఏం అలా అడిగారు?" అన్నాడు సుధీర్‌బాబు.

"ఏం లేదు భర్త చనిపోయి, ఒక పాప తల్లినైన నన్ను...." అదోలా నవ్వింది కళ్ళు తుడుచుకుంటూ.

"నిజం చెబుతున్నాను— ఎన్నాళ్ళ నుంచో చెప్పాలని...."

"ఇంతకు ముందు కొంతమంది ఇలాగే తమ ప్రేమను నాముందు వెళ్ళడించుకున్నారు అయితే నేను విధవనని తెలిసి కొంతమంది, నాకు ఒక పాప అని తెలిసి మరి కొంతమంది తమ ప్రేమను విత్ డ్రా చేసు కున్నారు కొందరయితే నన్ను అమాయకురాల్ని చేయాలని, అవకాశాన్ని మరోలా వినియోగించుకోవాలని విఫల ప్రయత్నం చేశారు. అప్పటి నుండి నేను ఎవరి పరిచయాన్ని కోరడం లేదు. ఇన్నాళ్ళకు మీరు చొరవ తీసుకున్నారు. అందుకే ముందుగా స్వవిషయాన్ని మీముందుంచాను. పెళ్ళి లేని ప్రేమను నేను అంగీకరించలేను, క్షమించండి" అని లేచి వెళ్ళ బోయింది.

"ఆగండి. నేను బాగా ఆలోచించే ఈ నిర్ణయానికి కొచ్చాను. లోకంతో, మీ గతంతో నాకు పని లేదు. మీ మీద నాకు నమ్మకం వుంది నేనూ ఒంటరి వాణ్ణి, నాకు ఎవరి అనుమతి అక్కర్లేదు. మిమ్మల్ని నేను పెళ్ళి చేసుకుంటాను మీ అంగీకారం నాకు కావాలి. "సూర్య నమ్మలేనట్లు అతని వంక చూసింది.

"ప్రమాణం చేసి చెబుతున్నాను. నా కోరికను మన్నించండి."

ఆమె నయనాల నుండి కన్నీళ్ళు టపటప నేల రాలాయి.

''కొన్నాళ్ళు నాకు వ్యవధి ఇవ్వండి'' అంటూ వెళ్ళిపోయింది సూర్య.

ఆ రోజు నుండి ప్రతిరోజు సాయంకాలం ఆమెకోసం హుస్సేన్‌సాగర్ మీద మల్లెల మాలలతో ఎదురు చూడసాగాడు సుధీర్‌బాబు. ఒక్క రోజు కూడా ఆమె ఆ చాయలకు రాలేదు

"ఆమెకు ఇష్టం లేదేమో?.... కనీసం ఫోన్‌చేసి తెలుసుకుందాం...." అనే నిర్ణయానికొచ్చిన సాయంకాలం.... సూర్య వస్తూ కనిపించింది.

ఎదురు పరుగెత్తాడు సుధీర్‌బాబు.

"అమ్మతో చెప్పాను—మిమ్మల్ని ఇంటికి తీసుక రమ్మంది" అంటూ అతని హృదయంపై పన్నీరు ఒలికింది సూర్య చిరు నవ్వులతో.

ఇద్దరూ టాక్సీలో సూర్య ఇంటికెళ్ళారు. వారి వివాహానికి సూర్య తల్లి అనుమతి కూడా లభించింది. సుధీర్‌బాబు మాట్లాడిన తరువాత—

సూర్య కూతుర్ని చేతుల్లోకి తీసుకున్నాడు సుధీర్‌బాబు.

"పాపా! నీ పేరేంటి?" అని అడిగాడు ఆప్యాయంగా.

"స్రవంతిక" అని సమాధానం చెప్పింది ఆ పాప అతని చేతుల్లో ఒదిగిపోతూ, చక్రాల్లాంటి కళ్ళు తిప్పుతూ— స్రవంతికను ముద్దు పెట్టుకున్నాడు సుధీర్—

* * *

వేళ్ళు కాలాయి—

గతంలోకి జారిపోయిన సుధీర్‌బాబు తెలివిలోకి వచ్చాడు.

పూర్తిగా కాలిపోయిన సిగరెట్టును బయటకు విసిరాడు.

చుట్టూ చీకటి—

చీకట్లోంచి పారిపోవాలని కడుపులో వెలుగు నింపుకుని, ట్రయిన్ భయంకరంగా అరుస్తూ పరుగెత్తుతూ వుంది.

ట్రయిన్ ఎక్కడెక్కడ ఆగిందో, ఏ వైపు పరుగెత్తుతుందో, అర్థం కాలేదు సుధీర్‌బాబుకు

మరో సిగరెట్టు ముట్టించుకున్నాడు— మళ్ళీ ఆలోచనా స్రవంతిలో మునిగి పోయాడు—

సూర్యతో సుధీర్ పెళ్ళి నిశ్చయమయింది.

రేపే పెళ్ళి—

రెండు రోజుల క్రితం ఒక షాపింగ్ సెంటర్‌లో సూర్యను, సుధీర్‌ను జంటగా చూశారు— మూర్తి, వర్మ, శర్మ మిత్రత్రయం.

ఆ త్రిమూర్తులు సుధీర్‌బాబుకు స్నేహితులు. ఆ మిత్రులు ఆడదంటే డబ్బుకు అమ్ముడు పోయే మనిషి అని అర్థం చెప్పుకుంటారు. వాళ్ళ ఇంట్లో ఆడవాళ్ళు తప్ప, మిగిలిన స్త్రీలంతా శీలంలేని వారని వారి పూర్తి నమ్మకం.

అలా వారు సూర్య కోసం అర్రులు చాచి, ఆమె చేతి చెంప దెబ్బ రుచి చూసిన మగ మృగాలు.

అందుకే వెంటనే పని కట్టుకొని వెళ్ళి, సూర్య అసభ్య, అభ్యంతర జీవితాన్ని కళ్ళకు కట్టినట్లు చిత్రీకరించారు.

సుధీర్ ముఖంలో రంగుల మారటం గ్రహించి, చివరకు వచ్చిన పని అయిపోయినట్లుగా ఒక ముగింపు ఉపన్యాసం ఇచ్చారు.

"కలిసి మెలసి కొన్నాళ్ళుగా ఒక కప్పులో టీ భాగం పంచుకున్న వాళ్ళం ఒకే ఆఫీసులో కలిసి పని చేస్తున్న వాళ్ళం కాబట్టి ఇన్నేళ్ళు నిష్టగా వున్న స్నేహితుడు బురదలో పడబోతూంటే చూడలేక పరుగెత్తుకొచ్చాం. అది బజారు మనిషి, ఆ తరువాత నీ యిష్టం—" అంటూ ఏవేవో చెప్పి, సుధీర్ మస్తిష్కాన్ని చిత్తుగా గాయపరచి, ఆ బాధను భరించమని ఒంటరిగా రూంలో వదిలి, వాళ్ళు వెళ్ళిపోయారు.

రేపే పెళ్ళి—

అప్పటివరకూ స్వర్గంగా వూహించుకున్న ఆ పెళ్ళి ఇప్పుడు స్మశానంగా కనిపిస్తూంది.

సుధీర్ ఆలోచించాడు.

సుధీర్‌బాబు బాధపడ్డాడు.

ప్రమిదలో వత్తి ఎగదోసి వచ్చి, ఇంకా ఏవేవో విషయాలు చెబుతూనే వున్నాడు తాత. సుధీర్ ఆలోచనల్లో మార్పు వస్తూంది. స్రవంతికను చేతుల్లోకి తీసుకొని, ముద్దు పెట్టుకున్నప్పుడు— సూర్య ముఖంలో పొంగిన వెలుగు గుర్తొస్తూ వుంది. అలాగే తాత మాటలు వింటూ నిద్రలోకి జారి పొయ్యాడు.

*                    *                    *

ఎప్పుడో తంబుర శబ్దం వినిపించింది. లేచాడు సుధీర్‌బాబు, కళ్ళు నులుముకుంటూ—

ఇప్పుడు తప్పెట్ల శబ్దం వినిపించలేదు. నిద్రలేచిన పసిపాపను ఆనందంగా ఆడిస్తూ, తంబురా మీటుతున్న తాతయ్యలో "మహోన్నత మానవుణ్ణి" చూడగలిగాడు సుధీర్‌బాబు.

లేచి వెళ్ళి, ఆ తాత పాదాలు స్పృశించాడు.

ఆశీర్వదించాడు తాత.

"వస్తాను తాతా!" సెలవు తీసుకొని బయలుదేరాడు. మట్టిరోడ్డు పట్టాడు మళ్ళీ స్టేషన్‌వైపు.

రాత్రి మోగిన తప్పెట్ల చప్పుడు ...

మూర్తి, వర్మ, శర్మ నీచమైన మాటలు....

పులి....

సూర్య....

తప్పెట్లు ఆగిపోయాయి.

మూర్తి, వర్మ, శర్మ అదృశ్యమయ్యారు.

పులి కనిపించలేదు.

కోటి సూర్యకాంతులతో "సూర్య" ప్రత్యక్షమయింది.

వడివడిగా నడక సాగించాడు.

అవాళే సూర్యతో తన పెళ్ళి—

ఎలాగైనా ముహూర్తానికి అందుకోవాలి— గబగబా నడిచాడు. స్టేషన్ చేరుకున్నాడు. అప్పుడే స్టేషన్‌లో ఆగిన హైదరాబాద్ వెళ్ళే లోకల్ ట్రయిన్‌లో ఎక్కేశాడు సుధీర్‌బాబు.

సూర్యోదయ మయింది.